# TARA GOVERNMENT COLLEGE, SANGAREDDY

(AUTONOMOUS)

(ISO 9001:2015 certified)

( District Identified College & District Resource Centre)

(Affiliated to Osmania University & Accredited by NAAC with 'B' grade, 2.75 CGPA)

SANGAREDDY (Dist.), Telangana.

E-mail: prl-gdc-srd-ce@telangana.gov.in Website: https://gdcts.cgg.gov.in


## SELF DEFENCE Training

ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సదాశివపేట.

ది: 06.11.2016

ఉస్మానియా యూనివర్సిటీ NSS ఆధ్వర్యంలో Self defence Training programme లో 02.11.2016 To 06.11.2016 వరకూ పాల్గొన్న

వాలంటీర్ల జాబిత

తారా ప్రభుత్వ డిగ్రీ మరియు పిజీ కళాశాల, సంగారెడ్డి.

| | | D/o | |
|---|---|---|---|
| 1) | C. SaiTeJa | C. Kashinath | Bsc (MZC) Ist year |
| 2) | G. Prabhavathi | G. Malleshamgoud | BSc (MZC) Ist " |
| 3) | K. Priyanka | K Mallesham | BZC (MZC) " |
| 4) | S. Srilatha | S. Lakshmaiah | BSC (MZC) " |
| 5) | G. Mounika | G. Subrahmanyam | Bsc (MZC) " |
| 6) | D. Mounika | D. Kishan | BSC (MZC) " |

Total - 6

M. Rama

Principal

Govt. Degree College

Sadasivpet, Dt. Medak.

**7.1.1 SELF DEFENCE TRAING REPORT**

Six girl students from Tara Government College (A), Sangareddy attended the self Defence Training organised by the NSS Unit of GDC, Sadasivpet during 02.11.2016 to 06.11.2016 for 05 days. The details of the student participants are as follow:

| S.NO | NAME OF THE STUDENT | FATHER'S NAME | YEAR | GROUP |
|---|---|---|---|---|
| 1 | C. Sri Teja | C. Kistaiah | I Year | MZC |
| 2 | G. Prabhavathi | G.Mllesham Goud | I Year | MZC |
| 3 | K.Priyanka | K.Mallesham | I Year | MZC |
| 4 | S.Sri Latha | S.Lakshamaiah | I Year | MZC |
| 5 | G.Mounika | G. Subramanyam | I Year | MZC |
| 6 | D.Mounika | D.Kishan | I Year | MZC |

The training programme is intended to make the girls mentally and physically self reliant. Prof. Vishnu Dev of Osmania University, Hyderabad came as chief guest to the programme and inaugurated the programme. On the occasion he said, while studying the students can spend their leisure time in serving the society. He also said, during the training the students will be trained in martial arts like Karate and Yoga. The NSS Programme officer, of Osmania University, Dr. Ravi Teja also participated in the inaugural programme and gave valuable suggestions regarding the schedule, nature of the training etc., The principal of the college Dr. L. Lachaiah monitored the programme for five days.


In the training programme 300 students belong to all the Government Degree Colleges of the district participated. The programme was coordinated by the NSS programme officer Sri. N. Jagdeeshwar of GDC,Sadasivpet.

The students who have participated in the training expressed their views after completion if the training that the training has helped them in learning skills and gave confidence to them.

ఈనాడు సంగారెడ్డి
గురువారం 3 నవంబరు 2016 16 పేజీలు

## చదువుతోపాటు సామాజిక సేవ అవసరం

సదాశివపేట: విద్యార్థులు చదువుకుంటూనే ఖాళీ సమయంలో సామాజిక సేవలో పాలుపంచుకోవాలని ఎన్ఎస్ఎస్ కార్యక్రమ సమన్వయ కర్త విష్ణుదేవ్ సూచించారు. బుధవారం కేంద్ర ప్రభుత్వం యువజన వ్యవహారాల శాఖ ఆధ్వర్యంలో స్థానిక డిగ్రీ కళాశాల అయిదు రోజులు నిర్వహించనున్న ఆత్మరక్షణ శిక్షణ తరగతుల ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శిక్షణలో భాగంగా బాలికలకు కరాటే, యోగాలో శిక్షణ ఇస్తామన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ లచ్చయ్య, ఎన్ఎస్ఎస్ అధికారి జగదీశ్వర్, అధ్యాపకులు పరంజ్యోతి, చంద్రశేఖర్, రియాజ్, జ్యోతి, లక్ష్మణ్, గంగాధర్, శ్రీనివాసు, రాజిరెడ్డి, మంజుల, మాధవి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న సమన్వయకర్త విష్ణుదేవ్

Govt. Degree College, Sadasivpet
National level
"Self Defence Training Program" 3/11/16

ఆంధ్రజ్యోతి సంగారెడ్డి
18
గురువారం 3 నవంబరు 2016

## 'మహిళలు ఆత్మ విశ్వాసం కలిగి ఉండాలి'

సదాశివపేట: మహిళలు ఆత్మవిశ్వాసం కలిగి ఉండాలని ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ విష్ణుదేవ్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బి.లచ్చయ్య అన్నారు. బుధవారం సదాశివపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కేంద్రప్రభుత్వ యువజన వ్యవహారాల శాఖ ఆధ్వర్యంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ విభాగం నిర్వహణలో బాలికలపై సెల్ఫ్ డిఫెన్స్ ట్రెయినింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా ఓయూ ఎన్ఎస్ఎస్ పీవో ప్రొఫెసర్ విష్ణుదేవ్ హాజరై మాట్లాడారు. వివిధ డిగ్రీ కళాశాలలకు చెందిన 300 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు సదాశివపేట పట్టణంలో ఐదు రోజుల పాటు క్యాంపు నిర్వహించడం జరుగుతుందన్నారు. మహిళలు భౌతికంగా, మానసికంగా ఎదిగినప్పుడే సమాజానికి సరైన పౌరులను అందించగలుతారన్నారు. అనంతరం పలు విషయాలపై మాట్లాడారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విశ్వవిద్యాలయ ఇన్‌స్ట్రక్టర్ రవితేజ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు జగదీశ్వర్, లచ్చయ్య, అధ్యాపకులు పరంజ్యోతి, చంద్రశేఖర్, రియాజ్, జ్యోతి, లక్ష్మణ్, గంగాధర్, శ్రీనివాస్, రాజిరెడ్డి, మంజుల, మాధవి, విశ్వవిద్యాలయ కార్యక్రమ నిర్వాహకులు మహిపాల్, తదితరులు పాల్గొన్నారు.




కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రొ.విష్ణుదేవ్

**Govt. Degree College, Sadasivpet. Self Defence Training Programme 03-11-2016**

# మహిళలు ఆత్మ స్థైర్యాన్ని కలిగి ఉండాలి

సదాశివపేట టౌన్: మహిళలు ఆత్మ స్థయిర్యాన్ని కల్గి ఉండాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాంచంద్రం తెలిపారు. ఉస్మానియ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గురువారం కళాశాలలో సెల్ఫ్ డిఫెన్స్ ట్రైనింగ్ పోగ్రాం అనే అంశంపై వాలంటర్లకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడారు. సమాజంలో మహిళలు మానసికంగా, శారికంగా ఆత్మ స్థయిర్యం కల్గి ఉన్నప్పుడే అన్ని రంగాలలో ముందుటారన్నారు. పరీక్షల్లో విద్యార్థిణులు మంచి ర్యాంకులు సాధిస్తున్నారన్నారు. చదవుతో పాటు సామాజిక సేవలో భాగస్వాములు కావాలన్నారు. సిద్దిపేట ఆచార్య డిగ్రీ కళాశాల, జహీరాబాద్ ఎంయస్ డిగ్రీ కళాశాల, జోగిపేట మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటర్లు ఈ సదస్సుకు హాజరయ్యారు. అనంతరం సాజీద్ కరాటే మాస్టర్ బృంధం ఆధ్వర్యంలో వాలింటర్లకు కరాటే విన్యాసాలు నేర్పించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ ఇన్‌స్ట్రక్టర్ రవితేజ, పోగ్రాం అధికారులు లచ్చయ్య, చంద్రశేఖర్ అధ్యాపకులు జ్యోతి, పరంజ్యోతి, మాధవి, రియాజ్, గంగాధర్ పాల్గొన్నారు.



అవగాహన సదస్సుల్లో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ వాలింటర్లు

నమస్తే తెలంగాణ సంగారెడ్డి
Fri, 04 November 2016
epaper.namasthetelangaana.com//c/14521559

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సెల్ఫ్ డిఫెన్స్ ట్రైనింగ్

## - మహిళలు ఆత్మధైర్యం కలిగి ఉండాలి - ప్రిన్సిపల్ రామచంద్రం

సదాశివపేట, నవంబర్3 (కెఎన్ఎన్) : మహిళలు అన్ని రంగాల్లో ఆత్మ ధైర్యం కలిగి ఉన్నప్పుడే అన్ని రంగాల్లో ముందుంటారని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎం.రామచంద్రం అన్నారు. గురువారం నాడు సదాశివపేట ప్రభుత్వ డిగ్రి కళాశాలలో ఉస్మానియా యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ఆద్వర్యంలో మహిళా వాలంటీర్లకు సెల్ఫ్ డిఫెన్స్ ప్రొగ్రామ్ అనే అశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలపై విద్యార్థినీలపై జరుగుతున్న దాడులపై మహిళలు శారీరంగా మానసికంగా ఎదుర్కొన్నప్పుడే మహిళలు అన్ని రంగాల్లో ముందుంటారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఆచార్య డిగ్రీ కళాశాల (జహీరాబాద్), ఎన్ఎం డిగ్రీ కళాశాల, మహిళ కళాశాలల వాలంటీర్లు పాల్గొన్నారు. అనంతరంకరెట మాస్టర్ రాజు బృందం ఆధ్వర్యంలో వాలంటీర్లకు కరెట విన్యాసాలు నేర్పించారు. ఉస్మానియ ఇన్‌స్పెక్టర్ రవితేజ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ లచ్చయ్య, చంద్రశేఖర్, జ్యోతి, గంగాధర్, రియాజ్, మాదవి తదితరులు పాల్గొన్నారు.

మెదక్ ఆంధ్రప్రభ
Fri, 04 November 2016
epaper.prabhanews.com//c/14522078

# అత్మస్థైర్యంతో అన్ని రంగాల్లో రాణింపు

సదాశివపేట, న్యూస్‌టుడే: మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగుతే అన్ని రంగాల్లో రాణిస్తారని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రాంచంద్రం అన్నారు. గురువారం ఉస్మానియా విశ్వవిద్యాలయం, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు నిర్వహించిన కరాటే శిక్షణ, అవగాహన సదస్సుకు ఆయన పాల్గొని మాట్లాడారు. తమను తాము రక్షించుకోవడమే కాకుండా.. విద్యార్థినులు ఆత్మస్థైర్యంతో ముందుగు సాగేందుకు కరాటే దోహద పడుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు లచ్చయ్య, రవితేజ, అధ్యాపకులు చంద్రశేఖర్, జ్యోతి, పరంజ్యోతి, గంగాధర్, రియాజ్, మాధవి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు - 4-11-16

# మహిళలు ఆత్మస్థైర్యం కలిగి ఉండాలి

సదాశివపేట: మహిళలు ఆత్మస్థైర్యం కలిగి ఉండాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్రం పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉస్మానియా యూనివర్సిటీ, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మహిళ వాలంటీర్లు సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ కార్యక్రమం గురువారం నాటికి రెండో రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని మహిళలు శారీరకంగా, మానసికంగా, ఆత్మస్థైర్యం కలిగి ఉన్నప్పుడే అన్ని రంగాల్లో రాణించి ముందుంటారని పేర్కొన్నారు. చదువుతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో విద్యార్థులు, వాలంటీర్లు పాలుపంచుకుని ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ మహిళా వాలంటీర్లకు సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ కార్యక్రమంలో భాగంగ కరాటే మాస్టర్ సాజీద్ బృందం కరాటే శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణలో పలు మహిళా కళాశాలల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనివర్సిటీ ఇన్‌స్ట్రక్టర్ రవితేజ, ప్రోగ్రాం అధికారి లచ్చయ్య, చంద్రశేఖర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

సాక్షి - 4-11-16

GOVT DEGREE COLLEGE, SADASIVPET

SELF DEFENCE TRAINING FOR GIRLS 4-11-16

ఆంధ్రజ్యోతి

5-11-16 SANGA REDDY

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**• సీనియర్ సివిల్ జడ్జి కనకదుర్గ**

సదాశివపేట రూరల్: మహిళలు అన్ని రంగాల్లో రాణించినపుడే దేశాభివృద్ధి సాధ్యమని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కనకదుర్గ అన్నారు. సదాశివపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భారత ప్రభుత్వ యువజన వ్యవహారాల శాఖ ఆధ్వర్యంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ విభాగం బాలికలకు సెల్ఫ్ డిఫెన్స్ ట్రయినింగ్ ప్రోగ్రాం మూడు రోజులుగా కొనసాగుతోంది. కాగా.. శుక్రవారం జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కనకదుర్గ హాజరై విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడారు. మహిళలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను వివరించారు. సామాజికంగా, ఆర్థికంగా, పురుషులతోపాటు మహిళలు ముందుకెళ్లాల్సిన అవసరం ఉన్నదన్నారు. స్టేట్ విజిలెన్స్ కమిటీ మెంబర్ డాక్టర్ కూన వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ రాజ్యంగంలోని 16, 17 ఆర్టికల్ గురించి వలంటీర్లకు వివరించారు. కార్యక్రమంలో ఉస్మానియా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ విష్ణుదేవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పట్నం విజయలక్ష్మి తదితరులు మాట్లాడారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ భావన విద్యార్థినులకు హెల్త్ చెకప్‌లు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు లచ్చయ్య, జ్యోతి, చంద్రశేఖర్, పరంజ్యోతి, గంగాధర్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు రాణిస్తేనే దేశాభివృద్ధి




సమావేశంలో మాట్లాడుతున్న కనకదుర్గ

సదాశివపేట: మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించినప్పుడే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి కనకదుర్గ అన్నారు. శుక్రవారం స్థానిక డిగ్రీ కళాశాల అవరణలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే శిక్షణ తరగతులకు ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకుని జీవితంలో ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థినులు తమను తాము రక్షించుకోవడానికి కరాటే దోహదపడుతుందని అన్నారు. కేంద్ర యువజన వ్యవహారాల శాఖ, ఎన్ఎస్ఎస్ సంయుక్తంగా ఈ శిక్షణను చేపట్టాయి. సమావేశానికి ముందు పురపాలక సంఘం అధ్యక్షురాలు పట్నం విజయలక్ష్మీ ఎన్ఎస్ఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ కమిటీ సభ్యుడు వేణుగోపాలకృష్ణ, కళాశాల ప్రిన్సిపల్ రాంచంద్రం, మండల వైద్యాధికారిణి భావన, అధ్యాపకులు జగదీశ్వర్, లచ్చయ్య, చంద్రశేఖర్, గంగాధర్, పరంజ్యోతి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు

5-11-16 SANGA REDDY

## మహిళలు పురుషులతో సమానంగా రాణించాలి

**• సీనియర్ సివిల్ జడ్జి కనకదుర్గ**




శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న కనకదుర్గ

సదాశివపేట: పురుషులతో సమానంగా మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని సీనియర్ సివిల్ జడ్జి, లీగల్ సర్వీసెస్ అథారిటీ కనకదుర్గ ఎన్ఎస్ఎస్ మహిళ వలంటీర్లకు సూచించారు. భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలశాఖ ఆధ్వర్యంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ విభాగం సౌజన్యంతో ఎన్ఎస్ఎస్ మహిళా వలంటీర్లకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమం శుక్రవారం నాటికి నాలుగో రోజుకు చేరింది. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కనకదుర్గ మాట్లాడుతూ రాజ్యాంగంలో ఉన్న హక్కులను వివరిస్తూ, సామాజికంగా, ఆర్థికంగా పురుషులతోపాటు మహిళలు ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. అన్నిరంగాల్లో ముందుకు వెళుతున్న వారిని ఆదర్శంగా తీసుకుని మిగతా మహిళలు వారి బాటలో పయనించి, ఆర్థికంగా ఎదగేందుకు ప్రయత్నించాలని సూచించారు.

రాష్ట్ర విజిలెన్స్ కమిటీ సభ్యుడు డాక్టర్ కూన వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ రాజ్యాంగంలో 16,17 ఆర్టికల్ గురించి వలంటీర్లకు అవగాహన కల్పించారు. అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ పట్నం విజయలక్ష్మి ఎన్ఎస్ఎస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆత్మకూర్ పీహెచ్‌సీ వైద్యురాలు భావన వలంటీర్లకు వైద్యపరీక్షలు చేశారు. కార్యక్రమంలో ఓయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ విష్ణుదేవ్, స్థానిక ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు లచ్చయ్య, జ్యోతి, అధ్యాపకులు చంద్రశేఖర్, పరంజ్యోతి, గంగాధర్, వివిధ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ మహిళా వలంటీర్లు పాల్గొన్నారు.

సాక్షి

సంగారెడ్డి

శనివారం | నవంబర్ | 5 | 2016